

బళ్లారిలో ఆకట్టుకుంటున్న ముగ్గులు

బళ్లారిలో..



హోసూరులో..





హోసూరులో ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు

ఇలపై ఇంద్రధనుస్సు

● బళ్లారి, హోసూరులో ముగ్గుల పోటీలకు విశేష స్పందన ● సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి, ఏబీఎన్‌కు ప్రముఖుల ప్రశంసలు



ముగ్గు వేస్తున్న యువతి

బళ్లారిలో భారీ స్పందన

బళ్లారి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): మనసును అహ్లాదపరిచే చల్లని వాతావరణంలో ఇంద్రధనస్సు నేలపై వాలిపోయిందేమో అనే రీతిలో రంగురంగుల ముగ్గులు అందంగా కనువిందు చేశాయి. బళ్లారిలోని హవ్వంబావి వద్ద ఉన్న శ్రీ చైతన్య పీయూ కళాశాల మైదానం ఆదివారం అతివల ముత్యాల ముగ్గులతో హరివిల్లుగా మారింది. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన'కు మహిళలు విశేషంగా పాల్గొన్నారు. బళ్లారి శ్రీ చైతన్య బాలికల పీయూ కళాశాల యజమాని పయ్యావుల రాధాకృష్ణ సౌజన్యంతో నిర్వహించిన ముగ్గుల పోటీలకు నగరంలోని వివిధ కాలనీలతో పాటు కంప్లి నుంచి కూడా మహిళలు ఉత్సాహంగా వచ్చి పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొత్తం 103 మంది మహిళలు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పోటీల్లో ప్రథమ బహుమతి లిఖిత, ద్వితీయ బహుమతి ఐశ్వర్య, తృతీయ బహుమతి సౌమ్య సాధించినట్లు న్యాయనిర్ణేతలు శారద, మమత, బసవరాజు ప్రకటించారు. ప్రథమ బహుమతి రూ. 6 వేలు, ద్వితీయ బహుమతి రూ. 4 వేలు, తృతీయ బహుమతి రూ. 3 వేలు శ్రీ చైతన్య పీయూ కళాశాల యాజమాన్యం అందించింది. ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ సెంథిల్ కుమార్, మాజీ మేయర్ రాజేశ్వరి, విశ్రాంత లెక్చరర్ జీఆర్ వెంకటేశులు, బసవరాజు, వైస్ ప్రిన్సిపాల్ షమ్ము పాల్గొన్నారు. మాజీ మేయర్ రాజేశ్వరి మాట్లాడుతూ భారత సంస్కృతి, సాంప్రదాయాలు నిలుపుకునేందుకు ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు. బసవరాజు మాట్లాడుతూ ఇంటి ముందు రంగుల హరివిల్లు వేయడం అనాధికాలం నుంచి వస్తున్న సాంప్రదాయం అన్నారు. జీఆర్ వెంకటేశులు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సాంప్రదాయాలను నేటితరం అలవరుచుకోవాలన్నారు. ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ రవికుమార్, ఏడీవీటీ ఇన్‌చార్జి కృష్ణారెడ్డి, ఏసీఓ బి. తిప్పేస్వామి, రిపోర్టర్లు శ్రీనివాసులు, ప్రభాకర్, వీరేష్, కె.మల్లికార్జున, రాజేంద్రబాబు, దేవాదీనం, హెచ్.మల్లికార్జున, రాయదుర్గం పీసీ ఇన్‌చార్జి షేక్ మహమ్మద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



బళ్లారిలో మాట్లాడుతున్న మాజీ మేయర్ రాజేశ్వరి



హోసూరులో మొదటి బహుమతి అందుకుంటున్న రాధ

హోసూరులో ఆకట్టుకున్న ముగ్గులు

హోసూరు (మత్తిగిరి) జనవరి 7: 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన'కు హోసూరులో విశేష స్పందన లభించింది. ఆంధ్ర సాంస్కృతిక సమితిలో ఆదివారం జరిగిన పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. మొదట ఓ చిన్నారి ప్రార్థనాగీతం ఆలపించింది. తర్వాత తమకు కేటాయించిన స్థలాల్లో మహిళలు ముగ్గులు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంల్లో ఆంధ్ర సాంస్కృతిక సమితి అధ్యక్షుడు రామచంద్ర, శూలగిరి యూనియన్ ఏడీఎంకే కార్యదర్శి వెంకటాచలం, బీజేపీ నాయకుడు ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పెర్‌ఫెక్ట్ సంస్థ అధినేత మూర్తి పాల్గొన్నారు. ప్రముఖులను ఆంధ్రజ్యోతి తరపున సత్కరించారు. ఈ సందర్భంగా బాబు వెంకటాచలం మాట్లాడుతూ సాంప్రదాయ పరంగా నిర్వహిస్తున్న రంగవల్లుల పోటీల్లో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనడం సంతోషదాయకమన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. బీజేపీ నాయకుడు ప్రశాంత్ మాట్లాడుతూ మహిళలు వేసిన ముగ్గులను చూస్తుంటే మనసుకు ఎంతో ఆహ్లాదం కలిగిందన్నారు. పోటీల్లో మొత్తం 57 మంది మహిళలు పాల్గొనగా అందరికీ ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఐటీఐ సీనియర్ ఇన్స్ట్రక్టర్ ధనలక్ష్మి, నిమాయి పాఠశాల ప్రిన్సిపాల్ సోమసుందరీ, స్వప్న వ్యవహరించారు. మొదటి బహుమతిని రాధ, రెండో బహుమతిని మంజుల, మూడో బహుమతిని లీలావతి దక్కించుకున్నారు. విజేతలకు వెంకటాచలం అలియాస్ బాబు, ప్రశాంత్ బహుమతులు అందజేశారు. పెర్‌ఫెక్ట్ మూర్తి స్వీట్లు, మిక్సర్ సమకూర్చారు. వ్యాఖ్యాతగా శ్యామ్‌సింగ్ తన వాక్‌చాతుర్యంతో అందరిని అలరించారు. కెనరా బ్యాంక్, ఎయిమ్స్, ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, స్వర్గ సీమ సుకేతన లోగోలను సరస్వతి, శోభ, యశోద చక్కగా వేసి తీర్చిదిద్దారు. సూర్యప్రకాశ్, మునిరాజ్, అశోక్, మూర్తి, శేఖర్, ఆర్.మంజునాథ్ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు.



హోసూరులో ప్రథమ బహుమతి సాధించిన రాధ వేసిన ముగ్గు



ద్వితీయ బహుమతి సాధించిన మంజుల



తృతీయ బహుమతి సాధించిన లీలావతి





మొదటి బహుమతి పొందిన ముగ్గు, విజేత లిఖిత





రెండో బహుమతి గెలుచుకున్న ముగ్గు, విజేత ఐశ్వర్య





మూడో బహుమతి గెలుచుకున్న ముగ్గు, విజేత సౌమ్య

బెంగళూరులో విద్య కోసం అమెరికన్లు రావాలి

● ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో గుణాత్మకత తగ్గడం బాధాకరం

● జీవితచరిత్ర పుస్తకావిష్కరణలో పీఈఎస్ చాన్స్‌లర్ దొరస్వామి

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే ప్రముఖమైన ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీలకు భారతీయులు ప్రముఖులుగా ఉన్నారని, వారిలో ఎక్కువమంది దక్షిణాదిన చదివినవారేనని అమెరికా వాసులు బెంగళూరు పీఈఎస్‌లో విద్యకోసం రావాలనేది తన ఆకాంక్ష అని పీఈఎస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎంఆర్ దొరస్వామి ఆకాంక్షించారు. స్వర్ణోత్సవాల్లో భాగంగా శనివారం దొరస్వామి జీవనచరిత్ర 'కనసు ననసాయితు' పుస్తకాన్ని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి ఆవిష్కరించారు. ఇంక్ సంస్థ ఫౌండర్ సీఈఓ లక్ష్మీ ప్రాతురి, ఈడీ అన్నుకా దుబే, ఉద్యమ్ ఫౌండర్ మేకిన్ మహేశ్వరి ముఖ్యులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొరస్వామి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కర్ణాటకలో మెకానికల్ ఇంజనీరింగ్ చేసిన తొలి మహిళ సుధామూర్తి పుస్తకావిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. చిత్తూరు జిల్లా మారుమూల పల్లెలో పుట్టిన తనను వెంకటస్వామినాయుడు బెంగళూరుకు తీసుకొచ్చారని, తన సాధనలకు తొలి మార్గదర్శకులు ఆయనే అన్నారు. ఓ రైతు బిడ్డగా గర్వపడతానని అన్నారు. కర్ణాటకలో తన ఎదుగుదలకు ఎంతోమంది సహకారం ఉందన్నారు. పీయూ కళాశాలతో ప్రారంభమై నేటికి ప్రపంచంలో పీఈఎస్ గురించి తెలిసే స్థాయికి ఎదిగామని, ఇందుకు నిరంతరంగా గుణాత్మక విద్య, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. యూనివర్సిటీల ఏర్పాటు సులభమని, అంచెలంచెలుగా ఎదిగి స్వర్ణోత్సవాలు జరుపుకోవడం అందరితో సాధ్యం కాదన్నారు. సమాజం నుంచి ఎంతో పొందానని, తన వంతుగా కొంత సాయం చేయాలనే ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని సర్వాంగ సుందరంగా తీర్చి గుణాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ఇటీవల దేశం సమగ్ర అభివృద్ధి సాధిస్తోందని, ప్రపంచదేశాలు భారత్‌వైపు చూస్తున్నాయన్నారు. గతంలో 240 యూనివర్సిటీలు ఉండేవని, ప్రస్తుతం వెయ్యి దాటాయని తద్వారా అన్ని ప్రాంతాల్లోనూ ఉన్నతవిద్య సరళీకృతమైందన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలు ఆశాజనకంగా సాగుతున్నాయని, ప్రభుత్వ యూనివర్సిటీలు ఎన్నో సాధనల్లో వెనుకబడడం బాధ కలిగిస్తోందన్నారు. వందేళ్ల దేశ స్వాతంత్ర్యం వేడుకలనాటికి పీఈఎస్ యూనివర్సిటీ 75 ఏళ్లు పూర్తి చేసుకోనుందని, అప్పటికీ ప్రపంచంలో ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీఈఎస్ మహావృక్షమైందని, ఎంతోమంది నిపుణులను రూపొందించిందని ఇది గర్వకారణమని తెలిపారు. ప్రొ-చాన్స్‌లర్ జవహర్ పర్యవేక్షణలో సాగిన స్వర్ణోత్సవాలు సమాజానికి ఇతర సంస్థలకు చక్కటి సందేశం ఇచ్చేలా సాగాయని కొనియాడారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి, ఇంక్‌సంస్థ ఫౌండర్ సీఈఓ లక్ష్మీ ప్రాతురితో ముఖాముఖి చర్చాగోష్టి జరిపించారు. పీఈఎస్ మెడికల్ కళాశాల అసోసియేట్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రూపా సురేశ్, ప్రొ-చాన్స్‌లర్ జవహర్ దొరస్వామి తదితరులు పాల్గొన్నారు. శంకర్ మహదేవన్ సంగీత విభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



పుస్తకావిష్కరణలో పీఈఎస్ చాన్స్‌లర్ దొరస్వామి, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ సుధామూర్తి తదితరులు

అధికలోడు వాహనాలకు అనుమతి ఇవ్వద్దు



వంతెనపై వెళుతున్న వాహనం

కంప్లి, జనవరి 7 : తుంగభద్ర వంతెనపై బరువైన వాహనాలకు అనుమతి ఇవ్వరాదంటూ తుంగభద్ర వంతెన పోరాట సమితి అధ్యక్షుడు చంద్రన్న తెలిపారు. ఇప్పటికే ఈ వంతెన పూర్తిగా ధ్వంసమైంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల జిందాల్ కర్మాగారం నుంచి వచ్చే పెద్ద పెద్ద బరువైన వాహనాలు తుంగభద్ర నది వంతెనపై వెళుతుండటంతో పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితి ఏర్పడింది. గతంలో నూతన వంతెన ఏర్పాటు చేయాలని ధర్నాలు, నిరసనలు, బంద్‌లు కూడా చేపట్టడం జరిగింది. అలాగే నూతన వంతెన కట్టడం విషయంపైన కూడా పలుమార్లు ప్రజాప్రతినిధులతో కూడా చర్చించి మనవిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఇదిగో అదిగో ఈ ప్రాంతంలో నూతన వంతెన నిర్మిస్తామని హామీలకే పరిమితమయ్యారు. సుమారు జలాశయం నుంచి భారీఎత్తులో నీరు ప్రవహించినప్పుడు కూడా ఈ వంతెన కొంతవరకు ధ్వంసమైంది. అలాంటి వంతెనపైన ఇలా బరువైన వాహనాలు అనుమతించినట్లయితే త్వరలోనే శిథిలావస్థకు చేరుకుంటుందన్నారు. ఇది పూర్తిగా ధ్వంసమైతే బుక్కసాగరపైన ప్రయాణం చేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే పోలీసు శాఖాధికారులు వంతెనపై తిరుగుతున్న వాహనాలపై నిఘా వుంచి చర్యలు తీసుకోవాలని కోరారు.

టీకాలతో బాల్యాన్ని కాపాడాలి: డీహెచ్‌ఓ

బళ్లారి సిటీ, జనవరి 7: చిన్నతనంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా టీకాలు వేయించి బాల్యాన్ని కాపాడుకోవాలని జిల్లా ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారి రమేశ్‌బాబు తెలిపారు. కౌల్‌బజార్ ప్రాంతంలోని మెహబూబ్ మసీదు సమీపంలో జానపద కళా బృందం ఆధ్వర్యంలో టీకాలపై వీధినాటకం ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులకు వచ్చే 12ప్రాణాంతక వ్యాధులకు నిరంతరం టీకాలు వేస్తున్నారని, టీకాలు వేయకుండా వదిలివేసిన వారు తప్పకుండా టీకాలు వేయించాలని కోరారు. గర్భిణులకు తప్పకుండా టీడీ వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. వీటన్నిటిని పుట్టిన ఏడాదిలోపు అందజేస్తామని తెలిపారు. పెరియో, కోరింత దగ్గు, ధనుర్వాతం, మీజిల్స్, రుబెల్లా వంటి కొన్ని వ్యాధులకు 16నుండి 23 నెలలలోపు అదనపు బూస్టర్ మోతాదు ఇస్తామన్నారు. 5నుండి 6సంవత్సరాలలోపు కోరింతదగ్గు, ధనుర్వాతం ఉన్న రోగులకు బూస్టర్ డోస్ రెండవ సారి ఇస్తామన్నారు. ఈనేపథ్యంలో ప్రజలు తమ ఇళ్ల సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్ళి టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ఇటీవల తట్టు కేసులు నమోదవుతున్నాయని, అనుమానిత కేసులు నమోదయ్యే అవకాశం ఉందని, అందువల్ల తొమ్మిది నెలల నుంచి ఏడాదిన్నర నిండిన పిల్లలకు టీకాలు వేయించి వ్యాధి రాకుండా ఉండేందుకు తల్లిదండ్రులు కంకణం కట్టుకోవాలన్నారు. చిరు ఆర్ట్ టీం హలుగప్ప ఆధ్వర్యంలో వ్యాక్సిన్‌ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా మలేరియా నియంత్రణ అధికారి డాక్టర్ అబ్దుల్లా, బండిహట్టి నగర్ ఆరోగ్య కేంద్రం అడ్మినిస్ట్రేటివ్ మెడికల్ ఆఫీసర్ సయ్యదా యాస్మిన్, డాక్టర్ కాశీప్రసాద్, జిల్లా ఆరోగ్య విద్యాశాఖాధికారి ఈశ్వర్ దానప్పనవర్, నాయకులు బాబాజాన్,బషీర్ అహమ్మద్, దానకుమారి, శారద, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు శ్రీదేవి, రాధిక, మహాలింగ, విజయలక్ష్మి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

10నుంచి బీజేపీ పాదయాత్ర

హోసూరు(మత్తిగిరి) జనవరి 7: తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఆధ్వర్యంలో 'నా మట్టి నా ప్రజలు' పేరిట పాదయాత్ర ఈనెల 10, 11 తేదీల్లో కృష్ణగిరి జిల్లాలో జరగనుందని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసింహన్ వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆరు శాసనసభ నియోజకవర్గాలో పర్యటించి వలంటీర్లతో సమావేశమై, రెండు బహిరంగ సభల్లో అన్నామలై పాల్గొంటారన్నారు. పాదయాత్రతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటినుంచే సమాయత్తమై కార్యకర్తలు, పార్టీ పదాధికారులను చైతన్యం తెస్తున్నట్టు తెలిపారు. 10వ తేదీ ఉదయం అన్నామలై మధ్యాహ్నం ఊత్తంగరై, బర్గూరుల్లో పర్యటించి సాయంత్రం కృష్ణగిరిలో బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. మరుసటి 11వ తేదీన ఉదయం వేపనపల్లి శాసనసభ నియోజకవర్గం తరపున రాయకోటలోనూ, తళి నియోజకవర్గంలోనూ పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అదేరోజు సాయంత్రం హోసూరులో బహిరంగ సభలో భాగస్వామ్యులవుతారన్నారు. మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజ్, కోశాధికారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి విజయకుమార్, జిల్లా కార్యదర్శి మురుగన్, వర్తక బృందం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజ్, ప్రవీణ్‌కుమార్ తదితరులు హాజరైయ్యారు.

జైనదీక్ష తీసుకున్న వశిక గోలేచా

కంప్లి, జనవరి 7 : కంప్లి పట్టణానికి చెందిన భరత్ కుమార్ గోలేచా, మీనా గోలేచా పుత్రిక వశిక గోలేచా ఈ నెల 29న మహారాష్ట్రలోని షాంగ్లిలో జైన దీక్ష తీసుకుంటున్నట్లు జైన మతస్తులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో జైన మతస్తులు ఊరేగింపు చేపట్టారు. ఈమె బీకామ్ పూర్తి చేసింది. 29న జైన గురువు అయిన అజిత్ శేఖర్‌జి మహరాజ్ ద్వారా దీక్ష శిక్షణ కూడా పొందింది. ఆదివారం జరిగిన ఈ ఊరేగింపులో ఎమ్మెల్యే జేఎన్ గణేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జైన మతస్తులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామ్‌లాల్ సింఘ్వి, శాంతిలాల్, కమలేష్‌కుమార్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ జీర్ణోద్ధరణకు చేయూత

హోసూరు, జనవరి 7: శూలగిరి యూనియన్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు అత్తిముగం పంచాయతీ సర్పంచ్ సురేశ్ తమ వంతు చేయూత అందించారు. రూ.25వేల చెక్కును విరాళంగా అందజేశారు. పంచాయతీ పరిధిలోని తిగళరపల్లిలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పునఃనిర్మించాలని గ్రామస్థులు తీర్మానించారు. ఆ మేరకు ఈ విషయాన్ని సర్పంచ్ సురేశ్‌కు తెలపగా సానుకూలంగా స్పందించారు. శుక్రవారం రూ.25 వేలు చెక్కును అందజేశారు. గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రంగుల హరివిల్లు

బళ్లారిలో ముగ్గుల పోటీల దృశ్యమాలిక





మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ..

ముగ్గులను వీక్షిస్తున్న సందర్శకులు



ఉత్సాహంగా ముగ్గులు వేస్తున్న మహిళలు



ముగ్గుల ఎంపికలో నిమగ్నమైన న్యాయ నిర్ణేతలు



మహిళకు బహుమతి అందజేస్తున్న మాజీ మేయర్ రాజేశ్వరి

ఆకాశం నుంచి ఇంద్ర ధనస్సు నేలపై వాలిపోయిందా? అనే రీతిలో పుడమిపై పరుచుకున్న రంగురంగుల ముగ్గులు



మాజీ మేయర్‌తో మహిళల ఫొటో

బామ్మ బాట...



ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వృద్ధురాలు..

కన్సొలేషన్ బహుమతి తీసుకెళ్తున్న చైతన్య కళాశాల విద్యార్థిని

ఎదురుచూపు



ముగ్గుతోనే సంస్కృతి



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారి వివరాలు నమోదు చేస్తున్న దృశ్యం



హోసూరులో ముగ్గుల పోటీల దృశ్యాలు



వృద్ధురాలు సైతం ఉత్సాహంగా...



రంగవల్లుల పోటీలలో నేనంటే నేను...



హోసూరులో జరిగిన ముత్యాల ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు



ప్రశాంత్‌కు సన్మానం చేస్తున్న దృశ్యం



ప్రార్థన చేస్తున్న చిన్నారి యశ్విన్



ఆంధ్ర సాంస్కృతిక సమితి ప్రముఖుడికి సన్మానం



పెర్‌ఫెక్ట్ మూర్తికి సన్మానం



ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలతో ప్రముఖులు



వెంకటాచలంకు సన్మానం చేస్తున్న దృశ్యం

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాంప్...

మామిడిపూడి వెంకట రంగయ్య (జయంతి)



స్వాతంత్ర్య సమరయోధుడు మామిడిపూడి వెంకటరంగయ్య నెల్లూరులో 1889 జనవరి 8న జన్మించారు. ప్రముఖ చరిత్ర పరిశోధక రచయితగా ఖ్యాతి గడించిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం 1968లో పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసింది. భారతీయ చరిత్ర, రాజ్యాంగం పంచాయత్ రాజ్ అనే అంశాలపై ఎన్నో పుస్తకాలను ర చించారు. 93వ యేట 1982లో కన్నుమూశారు. వీరి జ్ఞాపకార్థం సికింద్రాబాద్‌లో మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పలు సేవలను అందిస్తున్నారు.

కేలూచరణ్ మహాపాత్ర (జయంతి)



ప్రఖ్యాత భారతీయ శాస్త్రీయ సంగీత నృత్య గురువు పద్మ విభూషణ్ కేలూచరణ్ మహా పాత్ర 1926 జనవరి 8న జన్మించారు. ప్రత్యేకించి ఒడిస్సీ నృత్యంలో అందెవేసి 'పద్మ విభూషణ్' పురస్కారం అందు కున్న తొలి నృత్యగురువుగా అరుదైన ఖ్యాతిని అందు కున్నారు. యువకుడిగా 'గోతిపువ' అనే సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. పద్మశ్రీ, సంగీత నాటక అకాడమీ పురస్కారం, కాళీదాస్ సమ్మాన్ పురస్కారం పొందారు. 2004లో ఆయన కన్నుమూశారు.

స్టీఫెన్ హాకింగ్ (జయంతి)



ప్రముఖ వైద్యనిపుణుడు, ఆంగ్ల రచయిత, సాహితీవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ 1942 జనవరి 8న ఆక్స్‌ఫర్డ్‌లో జన్మించారు. తన 21వ యేట అనారోగ్యానికి లోనై క్రమేపీ మాటను కోల్పోయారు. ప్రత్యేక పరికరం ద్వారా కమ్యూ నికేట్ చేయడం అలవాటు చేసుకున్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో దాదాపు రెండు దశాబ్దాల పాటు ఆయన మ్యాథమ్యాటిక్స్‌లో లుకేసియన్ ప్రొఫెసర్‌గా సేవలందించారు. మోటార్ న్యూరోన్ వ్యాధితో అల మటిస్తూనే ఆయన 50 ఏళ్ళు జీవించారు. ఎన్నో పుర స్కారాలను పొందారు. 76వ యేట 2018లో ఆయన మృతి చెందారు.

సయీద్ జఫ్రీ (జయంతి)




ప్రముఖ బ్రిటీష్ ఇండియన్ యాక్టర్ 'పద్మశ్రీ' సయీద్ జఫ్రీ 1929 జనవరి 8న జన్మించారు. రేడియో కళాకారుడిగా, బుల్లి తెర నటుడిగా దాదాపు 6 దశాబ్దాల పాటు రకరకాల పాత్రలను పోషించి ప్రేక్షకులను మెప్పిం చారు. 1980, 90లలో బ్రిటన్‌లో ఉత్తమ ఆసియన్ నటుడిగా ఖ్యాతిపొందారు. నటుడిగా ఆయన ఎన్నో పురస్కారాలను పొందారు. 2015లో ఆయన కన్ను మూశారు. మరణానంతరం 'పద్మశ్రీ' ప్రకటించారు.

ఎల్విస్ ప్రెస్లీ (జయంతి)



ప్రఖ్యాత అమెరికన్ గాయ కుడు ఎల్విస్ ప్రెస్లీ 1935 జనవరి 8న జన్మించారు. 'కింగ్ ఆఫ్ రాక్ అండ్ రోల్'గా ఖ్యాతి పొందారు. 1956లో విడుదలైన సంగీత ఆల్బం 'హార్ట్ బ్రేక్ హోటల్' అమెరికాను ఉర్రూతలూ గించింది. మూడుసార్లు గ్రామీ అవార్డును సొంతం చేసుకున్నారు. 36 ఏళ్ళ ప్రాయంలో గ్రామీ జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. సంగీతంలో ఎన్నో ప్రయోగాలు చేసి ప్రేక్షకులను రంజింపచేశారు. గుండెపోటుకు గురై 1977లో కన్నుమూశారు.

పరమాచార్య శ్రీ చంద్రశేఖర స్వామి (వర్ధంతి)



తమిళనాడులోని కంచి పీఠాధి పతి జగద్గురు శ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామిజీని 'మహా పెరియవ'గా భక్తులచే పిలవ బడ్డారు. కంచి కామకోటి పీఠానికి 68వ పీఠాధిపతిగా సేవ లందిం చిన స్వామిజీ 1894 మే 24న స్వామినాథన్‌లో జన్మించారు. 1907లో కంచి కామకోటి పీఠాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. ఆది శంకరాచార్య ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతాన్ని బలంగా భక్తుల్లోకి తీసుకెళ్ళారు. కామాక్షి అమ్మ దేవస్థానంలోనే ఎక్కువ సమయం గడిపిన స్వామిజీ తన బోధనలతో భక్త కోటిని ఎంతగానో ప్రభావిత పరి చారు. 1994 జనవరి 8న ఆయన భగవదైక్యం పొందారు.

ఊర్మిళ సత్యనారాయణన్ (పుట్టిన రోజు)



ప్రముఖ భారతీయ శాస్త్రీయ నృత్య కళాకారిణి ఊర్మిళ సత్య నారాయణన్ చెన్నైలో 1975 జనవరి 8న జన్మించారు. భరత నాట్యంలో ఆమె దండా యుధ పాణి పిళ్ళై వద్ద శిక్షణ పొందారు. 1996లో 'నాట్య సంకల్ప' సంస్థను ఏర్పాటు చేసి వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులకు భరతనాట్యంలో శిక్షణ ఇస్తున్నారు. 20 సంవత్సరాల్లో 100 ఆరంగేట్రాలను నిర్వహించి రికార్డు సృష్టించారు. తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక 'కళైమామణి' పురస్కారాన్ని ప్రదానం చేసి ఊర్మిళను గౌరవించింది.

పోలీసుల హత్యాకాండలో మాజీ నక్సల్స్ అరెస్టు

పావగడ, జనవరి 7: పావగడ సరిహద్దు ప్రాంతమైన వెంకటమ్మనహళ్లి గ్రామంలో 2005 ఫిబ్రవరి 10వ తేదీన ఆరుగురు పోలీసులు, ఒక పౌరుడిని నక్సలైట్లు దారుణం గా కాల్చి చంపిన ఘటన ఇరురాష్ట్రాల్లోనూ సంచలనం క లిగించిన విషయం తెలిసిందే. ఈఘటనకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గంతమర్రి గొల్ల నాగరాజు, తల్లి మడుగు బోయ రామ్మోహన్, తల్లిమడుగు బోయ ఓబు లేసు, కేఎస్ పల్లి బోయ అంజి, కోనాపురం బోయ పద్మ లతో కలిపి ఐదుగురు మాజీ నక్సల్స్‌ను పావగడ పోలీ సులు ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేసి తీసుకొ చ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకటమ్మనహళ్లి పోలీసు హత్యాకాండలో విరసం నేత వరవరరావు, ప్రజా గాయకుడు దివంగత గద్దర్ కూడా ఈకేసులో 12,13వ నిందితులుగా అప్పట్లో ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసినందు వల్ల 2019లో పావగడ కోర్టుకు గద్దర్, వరవరరావు హాజ రయ్యారు. 19 సంవత్సరాలు పూర్తవుతుండగా ఈకేసులో ప్రస్తుతం చేయడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

'చిత్రసంతే'కు తరలివచ్చిన జనం

» కుమారకృప రోడ్డుపై ఎటుచూసినా కళాఖండాలే

» అరకోటి గ్రాంటు ప్రకటించిన ముఖ్యమంత్రి



చిత్రసంతెలో సందడి ఇలా..

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): చిత్రకళా పరిషత్ అంటూనే నిత్యం కళాఖండాల గ్రామంగా ఉం టుంది. సాహిత్యం, కళలు, కళాకారులకు ఇదో ప్రత్యేకమైన అనుభూతినిచ్చే కేంద్రంగా రాణిస్తోంది. ఏటా జనవరి తొలి ఆదివారం చిత్రసంతె పేరిట కళాఖండాల ప్రదర్శనలు జరుపుతారు. ఆదివారం ఉదయం చిత్ర కళాపరిషత్ ప్రాంగణంలో చిత్రసంతెను ముఖ్యమంత్రి సిద్ద రామయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఆయన వెంట పలువురు మంత్రులు భాగస్వామ్యులయ్యారు. దేశ వ్యాప్తంగా 1700మందికిపైగా కళాకారులు తమ కళాఖండాలను ఎవరి ప్రమేయం, రుసుం లేకుండా విక్రయించుకునేందుకు వీలుగా చిత్రసంతె జరిగింది. ఉదయం 8 గంటలకు ఆరంభం కాగా రాత్రి 9 గంటలదాకా ప్రదర్శనలు సాగాయి. 3లక్షలమందికిపైగా ప్రజలు చిత్రసంతెను సందర్శించారు. చిత్ర సంతెకు వచ్చే ప్రతి అభిమాని ఇంటికో కళాఖండాన్ని జ్ఞాపికగా తీసుకు పోయేలా సంత సాగింది. 10 రూపాయల నుంచి లక్షల విలు వైన కళా ఖండాలు ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. ప్రకృతితోపాటు దేవుళ్ల, అంద మైన శిల్పాలు, నదులు, సరస్సులు, వన్యజీవులు, క్రీడాకారులు, నటుల తోపాటు ఆధు నికతను కనిపించేలాంటి కళాఖండాలు అందుబాటులో ఉన్నాయి. శివానంద సర్కిల్ నుంచి సీఎం నివాసంతోపాటు రోడ్డుకు ఇరువైపులా కళా కారులు తమ చిత్తరువులను ప్రదర్శించారు. చిత్రకళాపరిషత్ అధ్యక్షుడు బీఎల్ శంకర్ మాట్లాడుతూ చిత్రసంతెను ఇస్రో శాస్త్రవేత్తలకు అర్పిస్తున్నామని ప్రక టిం చారు. 1700మంది కళాకారులు ప్రదర్శనలో పాల్గొనగా వీరిలో 205మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. ఎంతోమంది సీనియర్ కళాకారులు భాగ స్వా మ్యులు కావడం సంతోషంగా ఉందన్నారు. కాగా చిత్రసంతెలో పాల్గొన్న సీఎం సిద్దరామయ్య పలు కళాఖండాలను ఆసక్తిగా వీక్షించారు. కళాసంబరం వాతావరణం నిర్మించేందుకు అరకోటి రూపాయల గ్రాంటును ప్రకటించారు. కార్యక్రమంలో మంత్రులు హెచ్‌కే పాటిల్, ఎంసీ సుధాకర్, ఎమ్మెల్యేలు అజయ్ సింగ్, రిజ్వాన్ అర్షద్ తదితరులు పాల్గొన్నారు. చిత్రసంతెకు వచ్చిన ప్రజలు మరింత సందడిగా గడిపేలా జానపద కళాకారుల బృందాలు డొళ్ళు కుణితతోపాటు ప్రత్యేక ఆకర్షణ అనిపించాయి. అక్కడికక్కడే చిత్రాలను గీసే కళాకారుల సందడి సాగింది.



కళాఖండాల ఆవిష్కరణలో సీఎం తదితరులు



సీఎంకు చిత్తరువు అందజేస్తున్న కళాకారులు

కుప్పంలో చంద్రబాబును భారీ మెజారిటీతో గెలిపిద్దాం

» ఎమ్మెల్సీ శ్రీకాంత్ పిలుపు



ఎమ్మెల్సీ కంచెర్లకు శ్రీకాంత్‌కు సన్మానం

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో టీడీపీ నేత చంద్ర బాబును లక్షకంటే భారీ మెజారిటీతో గెలిపిద్దామని కుప్పం నియోజకవర్గ పరిశీలకులు, ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం బెంగళూరు టీడీపీ ఫోరం కార్యాలయంలో బెంగళూరులో ఉన్న కుప్పంవాసులతో ప్రత్యేక సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రం భ్రష్టు పట్టిందని, అవినీతి అక్రమాలకు ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తుకోసం ఏపీలో టీడీపీ ప్రభుత్వం అవసరమన్నారు. ఆ దిశగా ప్రయత్నిద్దామని సూచించారు. కుప్పం ప్రాంతానికి చెందినవారంతా ఎన్ని కలకు రెండు రోజులముందే స్వగ్రామాలకు వెళ్లి బంధుమిత్రులతో ఓట్లు వేయించాలని కోరారు. ఇదే సందర్భంలో పలువురు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. బీటీఎఫ్ ముఖ్యులు కనకమేడల వీర, సోంపల్లి శ్రీకాంత్, కోకా కేశవ్, కుప్పం రమేశ్, శివ, నారాయణ, రవి లింగుట్లతోపాటు పెద్దసంఖ్యలో అభి మానులు భాగస్వామ్యులయ్యారు. కాగా ప్రకాశం జిల్లా కనిగిరి పార్టీ ఇన్‌చార్జ్ ఉక్కు ఉగ్రనరసింహారెడ్డి, టీడీపీ ఫోరం ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించారు. ప్రకాశం జిల్లా ప్రవాసాంధ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించదలిచారు.

ఉద్యోగాలు సృష్టించేలా రేవాలో శిక్షణ

» చాన్స్‌లర్ డాక్టర్ పి. శ్యామరాజు



ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త నంబి నారాయణన్‌కు సన్మానం, చిత్రంలో చాన్స్‌లర్ డాక్టర్ పి. శ్యామరాజు

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): రేవా యూనివర్సిటీలో కోర్సులు చేసేవారు ఉద్యోగాల వేట కాకుండా సృష్టించేలాంటి వారిని తీర్చడమే ఆశ యంగా పెట్టుకున్నామని చాన్స్‌లర్ డాక్టర్ పీ శ్యామరాజు అభిప్రాయపడ్డారు. శనివారం చాన్స్‌లర్ శ్యామరాజు జన్మదినాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీ కువెంపు రంగమందిరంలో వ్యవస్థాపక దినోత్సవాన్ని జరిపారు. ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త నంబి నారాయణన్, ప్రముఖ నటుడు అనంతనాగ్‌లకు జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శ్యామరాజు మాట్లాడుతూ విద్యారంగంలో రేవా పదేళ్ల కాలం సంస్థగాను యూనివర్సిటీగా పదేళ్ల పూర్తి చేసుకుందన్నారు. రేవా విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత హోదాలలో ఉండడం సంతోషమన్నారు. నైతిక విద్య నాయకత్వ లక్షణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పరిపూర్ణ శిక్షణా విధానం మా ఆశయమని అభి ప్రాయపడ్డారు. ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలోనే ఇస్రో సాధనలు కొనియాడుతున్నారన్నారు. విక్రమ్ సారా భాయ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, సతీశ్ ధావన్, యూఆర్ రావ్‌ల సేవలు అపారమైనవన్నారు. వీరంతా అద్భుతమైన శాస్త్రవేత్తలే కాకుండా ఉన్నతమైన ఆలోచనలు, నాయకత్వ లక్షణాలు కల్గినవారన్నారు. విక్రమ్ సారాభాయ్ ఉపగ్రహాల ప్రయోగం కోసం అవసరమైన పరికరాలను అమెరికా, రష్యా, జర్మనీలనుంచి తీసుకొచ్చి అమర్చి ప్రయోగం చేశారన్నారు. ఆయన విదేశాలతో సత్సంబంధాలు మరువలేమన్నారు. యూఆర్ రావ్ తన వైజ్ఞానిక విధానాలతో ఎన్నో మైలురాళ్ల సాధించారన్నారు. ఇదే సందర్భంలో ప్రముఖ వ్యాఖ్యాత అనుశ్రీకి రేవా ఎక్సలెన్సీ పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో రేవా ప్రొ-చాన్స్‌లర్ ఉమేశ్ ఎస్ రాజు, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎం ధనంజయ, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ రమేశ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ఉత్సవం



సైన్స్ ఉత్సవంలో ప్రముఖులకు సన్మానం

శిడ్లఘట్ట, జనవరి 7: తాలూకా కన్నడ సాహిత్య పరిషత్, శారదా విద్యా సంస్థ, ఏఆర్ఎం పీయూ కళాశాల సహకారంతో శారదా విద్యాసంస్థ ఆవరణలో సైన్స్ ఉత్సవం 2024ను అర్థవంతంగా ఆచరించారు. ఇస్రో శాస్త్రవేత్త హరీశ్ ఆర్ భట్ జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తొలుత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. శాస్త్రవేత్త డాక్టర్ గురుప్రసాద్ రోబోట్‌ను ప్రారం భించడం ద్వారా హరీశ్ ఆర్ భట్ సైన్స్‌క్లబ్‌ను ప్రారంభించారు. డాక్టర్ గురు ప్రసాద్ మాట్లాడుతూ వ్యవస్థీకృత అధ్యయనం, విజ్ఞానశాస్త్ర అంశాలను ప్రశ్నించడాన్ని నేర్పిస్తున్నట్టు తెలిపారు. శిడ్లఘట్ట తాలూకా కన్నడ సాహిత్య పరిషత్, కన్నడ సాహిత్యంతోపాటు సైన్స్ రంగంలోనూ సేవలందిస్తోందని కొనియాడారు. విద్యార్థిదశలో చూపిన శ్రద్ధతోనే భవిష్యత్తులో పలు ప్రయోగాలు సాధ్యమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే మూర్తి స్వామి, కసాప అధ్యక్షుడు బీఆర్ అనంతకృష్ణ, సంస్థ అధ్యక్షుడు ఏఆర్ మునిరత్నం పాల్గొ న్నారు. కసాప జిల్లాధ్యక్షుడు డాక్టర్ కోడి రంగప్ప, గౌరవ కార్యదర్శి అమృత్ కుమార్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. సుమారు 40 రకాల నమూనాలను ప్రదర్శించారు. చంద్రయాన్, హైడ్రోపోనిక్స్, వర్షపు నీరు సేకరణ, ఎల్‌డీఆర్ సిస్టమ్, లావా ల్యాంప్, యాసిడ్ రైన్, మెకానిజం బ్రీథింగ్, డిజిటల్ హెల్త్‌కేర్, ఆన్‌లైన్ సర్వీసెస్, గ్లోబల్ వార్మింగ్ తదితర రకాలు ఉంచారు. ప్రవీణ్‌కుమార్ జట్టు, జ్ఞానజ్యోతి స్కూల్, ఆయుష్ జట్టు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు.

భక్తుడికి సొత్తు అప్పగింత



భక్తుడికి ఆభరణం అప్పగిస్తున్న టీటీడీ అధికారులు, సిబ్బంది

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వయ్యాలికావల్‌లోని టీటీడీ దేవస్థానంలో ఒక భక్తుడు తన కుమారుడి సుమారు 8 గ్రాముల బంగారు ఆభరణాన్ని పోగొట్టుకున్నారు. డ్యూటీలో ఉన్న విజిలెన్స్ జమేదార్ ఏవీ రమణ ఆలయాన్ని సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా పూర్తిగా పరిశీలించిన అనంతరం లభించిన ఆభరణాన్ని సొంతదారుడైన మదన్ అనే భక్తుడికి అప్ప గించారు. ఈ సందర్భంగా ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు పీ ప్రభావతి, డీఆర్ నిఖిల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. టీటీడీ ఉద్యోగి నిజాయితీ పట్ల సర్వత్రా ప్రశం సలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు నగరంలో ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

వృద్ధురాలిపట్ల కుటుంబికుల నిరాదరణ

» చేరదీసిన స్థానికులు



వృద్ధురాలు

దొమ్మసంద్ర, జనవరి 7: ఆనేకల్ తాలూకా సర్జాపుర హోబళి వీ కల్లహళ్ళి గ్రామంలో ఓంశక్తి దేవస్థానం సమీపాన సుమారు 80ఏళ్ల వృద్ధురాలిని కుటుంబీకులు నిర్లక్ష్యంగా వదిలేశారు. ఆమె తెలిపిన వివరాల మేరకు పెంపుడు కుమార్తె ఆశారాణి, అల్లుడు మంజప్పగా తెలుస్తోంది. గతంలో హిం దువుగా ఉన్న ఆమె క్రైస్తవ మతానికి మారి క్రిస్టిన్‌గా పేరు మార్చ బడిందన్నారు. రెండు రోజులుగా అక్కడే ఉన్న వృద్ధురాలిని ఆరా తీస్తే కూ తురు, అల్లుడు కారులో వదిలి వెళ్లారన్నారు. సర్జాపుర పోలీసులకు సమా చారం ఇచ్చినట్టు స్థానికుడు అనిల్ కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతానికి ఆమెను 20వ మైలు, బన్నేరుఘట్ట గ్రామంలోని ఏర్ హర్యామాని టేనియన్ హోం అనే వృద్ధాశ్రమానికి తర లించారు. ఇలా వృద్ధురాలిని కుటుంబీకులే నిరాదరణకు గురిచేయడంపై స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వారి బంధువులకు తగిన బుద్ధి చెప్పాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. పోలీసులు కూడా ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

కృష్ణ ఎగువ ప్రాజెక్టు పరిధిలో
అత్యవసరాలకు 2.75 టీఎంసీల నీరు

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): ఆల్మట్టి జలాశయం కృష్ణ ఎగువ ప్రాజె క్టు పరిధిలో రానున్న వేసవిలో తాగునీరుతోపాటు ప్రస్తుతం సాగులో ఉన్న మిరప, తదితర పంటల సంరక్షణకు 2.75 టీఎంసీల నీటిని కాలువలకు విడుదల చేయా లని తీర్మానించినట్టు జలవనరులశాఖ మంత్రి డీకే శివకుమార్ వెల్లడించారు. ఆది వారం సదాశివనగర్‌లోని నివాసం వద్ద మీడియాతో మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలు కాపాడుకునేందుకు నీరు విడుదల చేయదలిచామన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు సహకారం ముఖ్యమని తీర్మానించామన్నారు. 170 కిలో మీటర్ల మేర కృష్ణ ఎగువ పరిధి ఉందన్నారు. రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధుల డిమాండ్ మేరకు 2.75 టీఎంసీల నీటిని విడుదల చేయదలిచామన్నారు. ఈ మేరకు శనివారం కృష్ణ ఎగువ ప్రాజెక్టు పరిధిలోని మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, రైతు నేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరి పానన్నారు. వర్షపులోటుతో కృష్ణ ఎగువ ప్రాజెక్టు పరిధిలోని ప్రముఖ జలా శయాలైన ఆల్మట్టి, నారాయణపుర ప్రాజెక్టులలో నీటి కొరత ఉందన్నారు. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 50శాతం తక్కువ నీరు ఉందన్నారు. ప్రజలకు తాగు నీరు, పశువులకు నీటిని నిల్వ చేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర జల నీతి నిబంధనలకు అనుగుణంగా తాగునీటిని విడుదల చేస్తామన్నారు.

మాజీ మంత్రి రమేశ్‌జార్కిహొళిపై కేసు

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): బ్యాంకు రుణం సకాలంలో చెల్లించ నందుకు మాజీ మంత్రి, గోకాక్ బీజేపీ ఎమ్మెల్యే రమేశ్‌జార్కిహొళిపై బెంగళూరు వి వి పురం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎఫ్ఐఆర్ నమోదైంది. కర్ణాటక రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్, వాటి అనుబంధమైన బ్యాంకులద్వారా తీసుకున్న రుణాన్ని చెల్లిం చనందుకే బ్యాంకు మేనేజర్ రాజణ్ణ ఫిర్యాదు చేశారు. గోకాక్ ఫాల్స్ రోడ్డులోని సౌభాగ్య లక్ష్మి షుగర్స్ లిమిటెడ్ చైర్మన్ రమేశ్‌జార్కిహొళి, డైరెక్టర్ వసంత్ వీ పాటిల్, ఎండీ శంకర్ ఏ పావడెలు ఫ్యాక్టరీ విస్తరణతోపాటు నిర్వహణకోసం బెంగ ళూరు చామరాజపేటలోని అపెక్స్ బ్యాంక్‌లో రుణంకోసం దరఖాస్తు చేసుకున్నారు. విజయపుర డీసీసీ బ్యాంక్, తుమకూరు, దక్షిణకన్నడ, ఉత్తరకన్నడ జిల్లాల సహకార బ్యాంకుల ద్వారా 2013 డిసెంబరు నుంచి 2017 మార్చి వరకు విడతల వారీగా రూ.232.82 కోట్ల రుణం తీసుకున్నారు. రుణం చెల్లించడంలో జాప్యం చేసిన మేరకు వారిపై ఫిర్యాదు చేసినట్టు బ్యాంకు మేనేజర్ ప్రకటించారు.

కంటనకుంటెలో శిశువిహార్ ప్రారంభం



ప్రారంభంలో ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజు తదితరులు

దొడ్డబళ్లాపుర, జనవరి 7: కంటనకుంటె గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో 2023-24 వార్షిక తొలి విడత గ్రామసభలో భాగంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శిశువిహార్‌ను ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజు ప్రారంభించారు. అనంతరం గ్రామసభలో స్థానికుల సమస్యలను ఆలకించారు. పంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాలు పెంచేందుకు కృషి చేస్తానన్నారు. నీటి వ్యవస్థ, స్మశాన ఆక్రమణ, రోడ్డుపనులను పరిష్కరిస్తామన్నారు. తాలూకా పంచాయతీ కార్యనిర్వహణాధికారి మునిరాజు, పీడీఓ నందకుమార్ తదితరులు పాల్గొన్నారు. లౌడ్‌స్పీకర్‌ల ద్వారా సమస్య తలెత్తు తోందన్న ఆరోపణలపై స్పందించారు. బోధనలకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. టీచర్ ధనంజయ తీరుపై బీఈఓ రంగప్పకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. పాఠశాలలో గ్రామసభ నిర్వ హణకు అనుమతి పొందలేదని దీనిపై ప్రధానోపాధ్యాయుడి వివరణ కోరనున్నట్టు బీఈఓ తెలిపారు.

ఇంటీరియర్ డిజైనింగ్‌పై పెరుగుతున్న ఆసక్తి

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): గృహాలు, కార్యాలయాల ఇంటీరియర్ డిజైనింగ్‌లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఇందులో డ్యూరోప్లై కీలక పాత్రను పోషిస్తోందని సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అఖిలేష్ చిట్లాంగియా పేర్కొన్నారు. నగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంటీరియర్ డిజైనింగ్ రంగం తన పరిధిని విస్తరించుకుందని నేడు సర్వత్రా దీనిపై ఆసక్తి పెరు గుతోం దన్నారు. ప్రజల కలల నివాసాలను సాకారం చేసే దిశలో ప్రముఖ పాత్రను పోషిస్తూ బహుళ ప్రజాదరణ పొందిన బ్రాండ్ స్థాయికి ఎదిగామని చెప్పారు. ప్లైవుడ్ రంగంలో గతంలో పోల్చితే విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని అంత ర్జాతీయ ప్రమాణాల స్థాయికి ఈ మార్కెట్ చేరుకుందని చెప్పారు. భారత దేశంలో తమ కార్యాకలాపాలను మరింతగా విస్తరించాలని నిర్ణయించుకు న్నామన్నారు.

వివాహ మహోత్సవాలకు వజ్రాభరణాలు

బెంగళూరు, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతిలో వజ్రాభరణాలు కీలకపాత్రను పోషిస్తున్నాయని వివాహ వేడుకల్లో వీటిని అధికంగా ధరించడమో లేదా కానుకలుగా అందించడమో జరుగుతోందని డిబీర్స్ ఫరెవర్ మార్క్ మార్కె టింగ్ డైరెక్టర్ తేరంజ్ మెహతా పేర్కొన్నారు. ఈమేరకు తన పరిశోధనా సమీక్షను నగరంలో విడుదల చేశారు. పవిత్రప్రేమకు అరుదైన జ్ఞాపకాలకు భారతీయ కుటుంబ విలువలకు, అనుభూతులకు, ఉత్కంఠ భరిత క్షణాలకు వజ్రాభరణాలు సంకేతంగా ఉన్నాయని తన సమీక్షలో ప్రస్తావించారు. భారతీయ కుటుంబాలలో నేటికీ శ్రీమంతులతోపాటు మధ్యతరగతి ప్రజలు కూడా వజ్రాభరణాలు ధరిం చేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



విజేతతో ఎమ్మెల్యే అరవింద లింబావళి

మహదేవపుర, జనవరి 7: క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం సాధ్యమని అందరూ క్రీడా మనోభావంతో ఆట లాడినప్పుడే క్రీడా పోటీలు విజయవంతం అవుతాయని ఎమ్మెల్యే మంజుళా అరవింద లింబావళి అభిప్రాయపడ్డారు. నియోజక వర్గంలోని హోలనాయకనహళ్ళి కోదండరామస్వామి దేవస్థానం వద్ద బెళ్ళందూరు క్రికెట్ లీగ్ కార్యక్రమంలో పాల్గొని విజేత జట్టుకు, క్రీడాకారులకు పురస్కారాలు అందజేసి అభినందించారు. ప్రతి పోటీలోనూ అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖులు మిథున్‌రెడ్డి, సురేశ్, వసంత్‌రెడ్డి, బాబురెడ్డి, ప్రాయోజకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజలో ఎమ్మెల్యే సుబ్బారెడ్డి

బాగేపల్లి, జనవరి 7: తాలూకా వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుబ్బారెడ్డి భూమిపూజ చేశారు. కేంద్రప్రభుత్వ పథకమైన జలజీవన్ మిషన్ పథకం కొత్తకోటె గ్రామపంచాయతీ పరిధిలోని మాదకవారిపల్లి, జోగిరెడ్డిపల్లి, మాలచిన్నేపల్లిలో పనులకు ఆదివారం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తు న్నట్టు పేర్కొన్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. గడువులోగా పనులు సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని కంట్రాక్టర్‌కు సూచిం చారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేను ఆత్మీయంగా సత్కరించారు.